TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక :98 | సోమవారం 25-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ..



◆ రికార్డ్ స్థాయిలో మెజార్టీ

**ముంబై :** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నాందేడ్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత్ చవాన్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన కన్నుమూయడంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమయింది. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సంతుక్‌రావ్ చేతిలో..దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపబోతోంది మహారాష్ట్ర ఫలితం. మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ ఇక స్పీడ్ పెంచబోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై గట్టిగా గురిపెట్టబోతోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులేసేందుకు కమలదళం సిద్ధమవుతోంది. దేశమంతా కాషాయజెండా ఎగరాలన్న బీజేపీ లక్ష్యానికి.. బలం చేకూర్చింది మహారాష్ట్ర ఫలితం. అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుత భారీ మెజార్టీతో గెలుపొందినట్లు కనిపిస్తోంది. బీజేపీ రికార్డులన్నీ బద్దలు కొట్టింది. బీజేపీ 130కి పైగా స్థానాల్లో విజయం సాధిస్తోంది. కాగా షిండే వర్గం 55 సీట్లకు పైగా విజయం సాధిస్తోంది. మహాకూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయాన్ని అందుకుంటోంది. అజిత్ పవార్ వర్గం కేవలం 53 స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. వీరిలో 41 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఇందులో అతని ప్రియమైన సోదరీమణులు కూడా ఉన్నారు. అజిత్ పవార్ ప్రియతమ సోదరీమణులను ప్రజలు భారీ ఓట్లతో గెలిపించారు.

2

## మహిళా కాంగ్రెస్ ప్రక్షాళనపై పార్టీ ఫోకస్..

## కొత్త ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు..?



**హైదరాబాద్:** కొత్త అధ్యక్షురాలి నియమకంపై పార్టీ పెద్దలు కసరత్తు మొదలు పెట్టారు. దీంట్లో సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు సమాచారం. తెలంగా ణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎవరనే చర్చ మొదలైంది. ప్రస్తుతం ఉన్న ప్రెసిడెంట్ తానే కొనసాగేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే.. కొత్తవాళ్లు తమ ప్రయత్నాల ను కూడా స్పీడప్ చేశారు. నాకు ఏదో ఒక పదవి ఇచ్చాకే, కొత్త వాళ్ళను పెట్టాలంటూ పేచీపెడుతోందట ప్రస్తుత ప్రెసిడెంట్. ప్రస్తుతం మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీత రావు పదవీకాలం ముగిసి ఐదు నెలలు అయింది. కొత్త ప్రెసిడెంట్ నియమకానికి పార్టీ కూడా కసరత్తు చేస్తుంది. కొత్త చీఫ్ నియమించటానికి పార్టీ చేసిన కసరత్తు స్పీడ్ అప్ అయింది. అయితే దీనికి బ్రేకులు వేసే పనిలో ప్రస్తుత అధ్యక్షురాలు సునీతరావు ఉన్నారట. దేశంలోనే ఎక్కువ సభ్యత్వం చేశా పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు చేశా.. 80కి

మిగతా 2లో

## ఎవరి వ్యూహం వారిదే..

● నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..



**న్యూఢిల్లీ:** మహారాష్ట్రాలో మహాయతి ప్రభజనం.. జారండ్‌లో విజయంతో ఇండియా కూటమి జోరుమీదున్నాయి. ఈ ఇరు కూటములూ పార్లమెంట్ వేదికగా తమ సత్తా నిరూపించుకునేందుకు సన్నద్ధం అవుతున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో ఆదివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరన్ రిజిజు ఈ సమావేశం నిర్వహించారు.ఉదయం 11 గంటలకు పార్లమెంట్ అనెక్స్ భవనంలో అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, కిరెన్ రిజిజు, వివిధ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరయ్యారు. ఏపీ, తెలంగాణ నుంచి తెలుగుదేశం, జనసేన, బీఆర్ఎస్, వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరయ్యారు. అదానీ యవ్వారమే హాట్ హాట్..అఖిలపక్ష పార్టీ నేతల భేటీ సందర్భంగా

మిగతా 2లో

## మసీదు సర్వేపై యూపీలోని సంబల్‌లో హింస

- ముగ్గురు మృతి,
30 మందికి పైగా పోలీసులకు గాయాలు



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఈ ఉదయం గందరగోళం చెలరేగింది, మొఘల్ కాలం నాటి జామా మసీదుపై కోర్టు ఆదేశించిన సర్వే స్థానికులు, పోలీసుల మధ్య హింసాత్మక ఘర్షణలకు దారితీసింది. ఇది ముగ్గురు వ్యక్తుల మరణానికి కారణమైంది. మసీదు హిందూ దేవాలయం ఉన్న స్థలంలో నిర్మించబడిందన్న వాదనలపై వివాదాస్పద న్యాయ పోరాటానికి కేంద్రంగా ఉంది.పోలీసుల కథనం ప్రకారం, "అడ్వకేట్ కమీషనర్" నేతృత్వంలోని సర్వే బృందం తన పనిని ప్రారంభించినప్పుడు మసీదు సమీపంలో జనం గుమిగూడడంతో హింస మొదలైంది. మసీదులోకి ప్రవేశించకుండా పోలీసులను అడ్డుకునేందుకు దాదాపు వెయ్యి మందికిపైగా జనం పోటెత్తారు.
ఘటనా స్థలంలో ఉన్న పోలీసులపై కొందరు వ్యక్తులు రాళ్లు రువ్వారు. ఆ గుంపు పదికి పైగా వాహనాలకు నిప్పుపెట్టింది. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ గందరగోళంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, 30 మంది పోలీసులు గాయపడ్డారు.
"నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. పోలీసు సూపరింటెండెంట్

మిగతా 2లో

# మన వెలుగు కదనానికి స్పందించిన అధికారులు

## అధికారుల స్పందనతో శ్రీరామ్ నగర్ బిల్డింగ్ సీజ్




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 24 :**కుత్బుల్లాపూర్ లో జరిగే పరిమితికి మించి కడుతున్న అక్రమ నిర్మాణం గాజులరామారం సర్కిల్ 26 శ్రీరామ్ నగర్లో రోడ్ నో ( 1 ) పట్టణ ప్రణాళిక అధికారుల పర్మిషన్ మాత్రం జిప్లస్2 అనుమతి ఉండగా జి ప్లస్4 ఆపై పెంట్ హౌస్ నిర్మిస్తు తరచు మన వెలుగులో ప్రచురిస్తున్న కథనాలకు అధికారులు స్పందించి కొన్ని అక్రమ నిర్మాణాల ను సీజ్ చేయగా దానికి సంతోషం వెక్తం చేసిన స్థానికులు ఇది ఇలా ఉండగా మిగితా అక్రమాలను కూడా నిర్మాణం లో ఉండగానే అడ్డుకట్ట వేయండి అని స్థానికులు కొంత ఆగ్రహం వెక్తం చేశారు అధికారులు తమ ఉద్యోగం సక్రమంగా చేస్తున్న కొన్ని అక్రమాలపై మాత్రం ఆసక్రమం గా వేవహరిస్తున్నారుబహుళ అంతస్తుల భవన నిర్మాణా లు, సెల్లార్లతో కూడిన వాణిజ్య భవన నిర్మాణాలు వెలుస్తున్నా కళ్ళుండి కబోదుల్లా నటిస్తున్నారు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.ఒక్కో అక్రమ నిర్మాణానికి ఒక్కో రేటు మాట్లాడుకొని అందిన కాడికి దండుకుంటు న్నారు. ఇలా వీరి అక్రమ సంపాదన మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే అవినీతి సొమ్ముకు ఆశపడి ప్రత్యక్షంగా పరోక్షంగా వాటికి సహకరించడం కంచె చేను మేసిన చందంగా తయారైంది ఈ అవినీతి అధికారుల పనితీరు.ఈ అవినీతి జలగల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని వాపోతున్నారు సామజిక వేత్తలు . సక్రమంగా పనిచేయాల్సిందిపోయి కొంతమంది అవినీతి అధికారులు తమ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ మార్గంలో సంపాదనకు తెగబడ్డారనీ, వారికి ఈ ఉద్యోగం బంగారు బాతులా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరి అవినీతి సంపాధనసొమ్ము కోట్లల్లో ఉంటుందనీ, వారిపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి వారు అక్రమంగా సంపాదించిన సొమ్మును కక్కించి,వారిని విధులనుండి తొలగించి,జైల్లో ఊచలు లెక్కపెట్టించాలని కోరుతున్నారు. ఇక్కడ అడుగడుగునా అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయని నిరూపించడానికి క్షేత్రస్థాయిలో మేము సిద్ధం... మీరు సిద్ధమా.. అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూటిగా సవాల్ విసురుతు న్నారు స్థానిక సామాజిక వేత్తలు. మా సవాల్ ను స్వీకరించి క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చర్యలు చేపట్టే ఉన్నతధికారులు ఉన్నారా .. అంటూ ప్రశ్నిస్తున్న వైనం స్థానికంగా నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఇక్కడ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చి,జరుగుతున్న అక్రమనిర్మాణాలపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, సామాజికవేత్తలు కోరుతున్నారు.



పట్టణ ప్రణాళిక అధికారుల వసూళ్లకు నెంబర్ వన్ గా కుత్బుల్లాపూర్

# మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ..

ఎన్నికల ముందు ప్రచారంలో అజిత్ పవార్ చాలాసార్లు లడ్కా బహినే యోజన గురించి ప్రస్తావించారు. అజిత్ పవార్ గ్రూపు నుంచి నలుగురు మహిళా అభ్యర్థులు విజయం సాధించారు. అంటే అజిత్ పవార్ గ్రూపులోని నలుగురు సుందరమైన సోదరీమణులు ప్రజల ఆశీస్సులు పొందారు. ప్రస్తుతం 288 సీట్లున్న మహారాష్ట్రలో బీజేపీ 234 సీట్లు ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 48 స్థానాలు, ఇతరులు 6 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి.

అయితే ఈ ఎన్నికల్లో దారుణంగా పడిపోయింది కాంగ్రెస్ పార్టీ బలం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకున్న హస్తం పార్టీ.. ఈ సారి భారీగా తన సీట్లను కోల్పోయింది. ఆ మేరకు బీజేపీ సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. కంచుకోటగా భావించిన నియోజకవర్గాల్లో సైతం ఈ ఎన్నికల్లో గల్లంతయింది హస్తం పార్టీ. నాందేడ్ లోక్‌సభతో స్థానంతో పాటు నాందేడ్ నార్త్, సౌత్ స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలయింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నాందేడ్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత్ చవాన్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన కన్నుమూయడంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమయింది. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సంతుక్‌రావ్ చేతిలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చవన్ రవీంద్ర వసంత్‌రావ్ ఓటమిపాలయ్యారు. మహారాష్ట్రలో 11 జిల్లాలున్న విదర్భ ప్రాంతాన్ని అధికారానికి కీలకంగా భావిస్తారు. ఇక్కడ ఉన్న 62 స్థానాల్లో కొన్నేళ్లుగా బీజేపీ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాఢీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. దీంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖి తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది.

ఇక్కడి ఓటర్లను ఆకట్టుకొనేందుకు కాంగ్రెస్ చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలించలేదు. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు కూడా ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి.

మహాకూటమిలో మంత్రి పదవుల పంపకంపై ఫార్ములా చర్చకు వచ్చినట్లు సమాచారం. దీని ప్రకారం ఆరు నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అధికార మహాయుతికి మళ్లీ అఖండ మెజారిటీ సాధించింది. ఇప్పుడు రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రి ఎవరు? ప్రమాణ స్వీకారోత్సవం ఎప్పుడు జరుగుతుంది? ఏ పార్టీ నుంచి ఎంతమంది మంత్రులు వస్తారు? ముఖ్యమంత్రితో పాటు ఎవరు ప్రమాణ స్వీకారం చేస్తారు? ఎంత మంది ఉప ముఖ్యమంత్రులు అవుతారు? ఈ ప్రశ్నలకు సంబంధించి ఊహాగానాలు ఉన్నాయి. మహాయుతి ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవం సోమవారం(నవంబర్ 25) జరిగే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ప్రమాణస్వీకారం చేయవచ్చు. రాజ్‌భవన్‌లో ఈ వేడుక జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మాత్రమే ప్రమాణం చేయనున్నట్లు సమాచారం.

మహాకూటమిలో మంత్రి పదవుల పంపకంపై ఫార్ములా చర్చకు వచ్చినట్లు సమాచారం. దీని ప్రకారం ఆరు నుంచి ఏడుగురు ఎమ్మెల్యేల తర్వాత మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం బీజేపీకి 132 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందువల్ల బీజేపీకి 22-24 మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. శివసేనకు 57 సీట్లు వస్తే.. 10-12 మంత్రి పదవులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఎన్సీపీకి 41 సీట్లు వస్తే 8-10 మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. కాగా, మంత్రివర్గ విస్తరణపై మహాయుతి నేతలు కూర్చుని చర్చిస్తారని వార్తలు వస్తున్నాయి.

రాష్ట్రంలో త్రిమూర్తి ప్రభుత్వం వచ్చిందని శివసేన నేత దీపక్ కేసర్కర్ అన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ముగ్గురు నేతలు కలిసి కూర్చుని నిర్ణయం తీసుకోనున్నారు. అజిత్ పవార్‌ని కలుసుకుని అభినందించామని, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా థానేలో సమావేశం కానున్నారు. ఇది ముగ్గురు నేతల కృషికి దక్కిన విజయమని దీపక్ కేసర్కర్ తెలిపారు.

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో ఈ ఎన్నికలు జరిగాయని దీపక్ కేసర్కర్ అన్నారు. దీనికి మహారాష్ట్ర నుంచి విశేష స్పందన లభించింది. బాలాసాహెబ్ థాకరే ఆలోచనలను ప్రజలు ఆమోదించారు. ఈ విషయాన్ని మరోసారి ప్రజలకు చూపించారని దీపక్ కేసర్కర్ తెలిపారు. అసలు శివసేన ఎవరిదో ప్రజలే నిర్ణయించుకున్నారని దీపక్ కేసర్కర్ అన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ వ్యతిరేక ప్రచారాన్ని ప్రజలు గుర్తించారన్నారు. వాళ్ల సీట్లు చూపించారు. మహాయుతి విజయం వెనుక రాహుల్ గాంధీ సహకారం కూడా ఉందని కేసర్కర్ ఎద్దేవా చేశారు.

## మహిళా కాంగ్రెస్ ప్రక్షాళనపై పార్టీ ఫోకస్.. కొత్త ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు..?

పైగా తనపై కేసులు ఉన్నాయంటూ జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వద్ద మొరపెట్టుకున్నారట సునీతరావు. కొత్త అధ్యక్షురాలు నియామకం చేపడితే మహిళా కాంగ్రెస్ కోసం తాను చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఒత్తిడి పెంచుతుందట. ఇటు పార్టీ అటు ప్రభుత్వంలో ఉన్న పెద్దల ముందు డిమాండ్ పెట్టారట. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి సునీతారావు పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో అనుబంధ సంఘం అధ్యక్షులు ఎవరికి కూడా టికెట్లు ఇవ్వలేదు. కేవలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుకి టికెట్ ఇచ్చింది పార్టీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనుబంధ సంఘాల చైర్మన్ లందరికీ కార్పొరేషన్ చైర్మన్ పదవులను కట్టబెట్టింది. అయితే సునీత రావు పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో అనుబంధ సంఘాల చైర్మన్లను కార్పోరేషన్ పదవులు ఇచ్చిన నేపథ్యంలో తనకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చిన వారికి ఇప్పుడు వెంటనే కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం లేదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సునీతరావు కొంత నారాజులో ఉన్నారట. కొత్త అధ్యక్షురాలి నియమకంపై పార్టీ పెద్దలు కసరత్తు మొదలుపెట్టారు. దీంట్లో సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం అధ్యక్షురాలుగా ఉన్న సునీతారావును మార్చాల్సి వస్తే, బీసీ సామాజిక వర్గానికి చెందిన మరో మహిళని అధ్యక్షురాలు చేయాలనేది పార్టీ ఆలోచనగా కనబడుతుంది. ఎఐసిసి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళనే అధ్యక్షురాలుగా పెట్టాలని నిర్ణయం తీసుకుందట. హై కమాండ్ మరో సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు పేరు కూడా పరిశీలిస్తోందట. అవసరం వస్తే.. ఓసీకి పదవి ఇవ్వాల్సి వస్తే.. అనే కోణంలో పార్టీ పెద్దలు అలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ బీసీ.. మరో ఓసీ నాయకురాలి పేర్లను పరిశీలిస్తోందట పార్టీ. బీసీ సామాజిక వర్గానికి చెందిన గద్వాల మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య తోపాటు, ఓసి సామాజిక వర్గానికి సంబంధించి బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే సరితా తిరుపతయ్యకు సీఎం రేవంత్ మద్దతు కూడా ఉన్నట్లు పార్టీ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన సరిత తిరుపతతయ్యకే దాదాపుగా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖాయమైనట్టు ప్రచారం జరుగుతుంది.

ఇదంతా ఒక ఎత్తు అయితే సునీతరావుకు ఏదో ఒక పదవి కన్ఫర్మ్ అయ్యాకనే కొత్త మహిళా అధ్యక్షురాలి పదవి ఇవ్వాలనే ఒత్తిడి పెంచుతున్నారట. అయితే పార్టీ మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిన వారికి తిరిగి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకుంది. కాబట్టి ప్రస్తుత అధ్యక్షురాలు సునీతరావు ఏఐసిసి వరకు తనకేదో పదవి ఇచ్చేంతవరకు కొత్త చీఫ్ ని పెట్టొద్దంటూ ఒత్తిడి పెంచుతున్నారట. మొత్తం వ్యవహారంలో హై కమాండ్ ఏం చేస్తుంది. రాష్ట్ర నాయకత్వం ఎలాంటి పరిష్కారం చూపబోతుంది అనేది చూడాలి..!

# ఎవరి వ్యూహం వారిదే..

కీలక బిల్లుల ఆమోదానికి సహకారం, రాజ్యాంగం ఏర్పడి 75ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలపై చర్చించారు. ఇక.. అదానీ లంచాల వ్యవహారం, మణిపూర్ అల్లర్లు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, చైనా సరిహద్దు అంశం సహా ప్రజా సమస్యలపై చర్చించాలని అఖిలపక్షంలో విపక్షాలు డిమాండ్ చేశాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాలు 25వ తేదీ నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు జరుగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, 'ఒక దేశం -ఒకే ఎన్నిక' జమిలి బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. వీటిని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. స్వతంత్ర భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించనున్నట్లు కిరెన్ రిజిజు తెలిపారు. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాలులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. %.ఇప్పటికే తాడేపల్లిలో అధినేత చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. పార్లమెంటులో అనుసరించాల్సిన విధానాలపై చర్చ జరిగింది. మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో ఇద్దరు ఎంపీలు బాలశౌరి, శ్రీనివాస్‌తో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చర్చించారు. పార్లమెంటులో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. ఇక.. పార్లమెంట్ సమావేశాల్లో వైసీపీ వ్యూహం కూడా ఉండబోతోంది. పోలవరం ఎత్తును తగ్గించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నిలదీస్తామని. వక్ఫ్ సవరణ బిల్లును ఒప్పుకోమని, ప్రత్యేక హోదా కోసం నినదిస్తామని, కార్యకర్తలపై అక్రమ కేసులు, అరెస్టులను చర్చించాలని ఆ పార్టీ నేతలు తీర్మానం చేసుకున్నారు. ఈ స్థితిలో ఆదివారం జరిగిన అఖిలపక్షం భేటీలో టీడీపీ నుంచి లావు కృష్ణదేవరాయలు, జనసేన నుంచి బాలశౌరి, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేలా అన్ని పార్టీలు సహకరించాలని కోరింది కేంద్రం. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో జరిగిన భేటీలో సభలో ప్రస్తావించాల్సిన అంశాలపై రాజకీయ పార్టీలు క్లారిటీ ఇచ్చాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధమైంది. సోమవారం నుంచి ఉభయ సభలు కొనసాగనున్నాయి.. అయితే, సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, లేవనెత్తబోయే అంశాలపై క్లారిటీ ఇచ్చాయి రాజకీయ పార్టీలు. సోషల్ మీడియా వేధింపులపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని టీడీపీ తెలిపింది. మరోవైపు వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అక్రమ కేసులు, అరెస్ట్‌లను ఉభయ సభల్లో ప్రస్తావించాలని వైసీపీ నిర్ణయించుకున్నాయి. ఇటు పార్టీ నిరోధక చట్టం, లగచర్ల అంశాన్ని రాజ్యసభలో లెవనెత్తుతామని బీఆర్ఎస్ వెల్లడించింది. సోమవారం (నవంబర్ 25) నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేలా అన్ని పార్టీలు సహకరించాలని కోరింది కేంద్రం. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో జరిగిన భేటీలో సభలో ప్రస్తావించాల్సిన అంశాలపై రాజకీయ పార్టీలు క్లారిటీ ఇచ్చాయి. పార్లమెంట్ సమావేశాల్లో సోషల్ మీడియా వేధింపులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు టీడీపీ లోక్‌సభాపక్షనేత లావు శ్రీకృష్ణదేవరాయలు. దీంతో పాటు విభజన చట్టంలోని హామీల అమలుపై కూడా చర్చిస్తామని తెలిపారు. ఏపీలో వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై కేసులు, అరెస్ట్‌ల అంశంపై చర్చించాలని డిమాండ్ చేసినట్టు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. జగన్ హయాంలో అదానీతో ఎలాంటి సోలార్ ఒప్పందాలు చేసుకోలేదన్నారు. దీనిపై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవే అన్నారు. పార్లమెంట్‌లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకురావాలన్నారు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి. చట్టం సరిగ్గా లేకపోవడం వల్లే ఈ అంశం తరచూ కోర్టుకు వెళుతోందన్నారు. భూసేకరణ కోసం చట్టం ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా తెలంగాణలో భూమిని సేకరిస్తున్నారని.. దీనిపై కూడా చర్చ జరగాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కూడా ఈ సమావేశాల్లోనే తీసుకురానుంది. మరోవైపు అదానీ కేసు, మణిపూర్ అల్లర్లు, వక్ఫ్ సవరణ బిల్లు, చైనా సరిహద్దు అంశాలపై సమయం కేటాయించాలని విపక్షాలు కోరాయి.

## సుప్రీంకోర్టుకు అదానీ, జగన్ అమెరికా కేసు వ్యవహారం

రాష్ట్రాల డిస్కమ్‌లు సెకీతో ఒప్పందం చేసుకుంటే, అదానీ ప్లాంట్ల ద్వారా సౌర విద్యుత్‌ను సరఫరా చేస్తారు. అయితే అదానీ కోట్ చేసిన ధరను చూసి డిస్కమ్‌లు బెంబేలెత్తాయి. ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం కూడా సెకీతో ఒప్పందాన్ని కుదుర్చుకోలేదు అవి కుదిరితే తప్ప ప్లాంట్లు ఏర్పాటు చేయలేరు%ా% సొమ్ములు సంపాదించలేరు. ప్లాంట్ల ఏర్పాటు పేరుతో అప్పటికే భారీగా అప్పులు తెచ్చి.. పెట్టుబడులు సమీకరించడంతో అదానీపై ఒత్తిడి బాగా పెరిగింది. దాంతో అదానీ గ్రూప్ లంచాలు ఇవ్వడానికి ఒడిగట్టిందన్నది ఆరోపణ. అదానీ, జగన్ ముడుపుల వ్యవహారం బయటకు రావడంతో నాడు ఏం జరిగిందన్న దానిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఒప్పంద పత్రాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి సమాచారాన్ని సిఎం చంద్రబాబుకు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వం ఇలాంటి అవినీతి వ్యవహారాలకు పాల్పడి, అస్తవ్యస్త విధానాలను సాగించడం వల్లనే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఈ వ్యవహారాన్ని క్షుణ్ణం గా పరిశీలిస్తున్నామని, ఆ తర్వాత అధికారికంగా స్పందిస్తామని రవికుమార్ స్పష్టం చేశారు.

## డోర్ లాక్, వలసలు వివరాలను సేకరించండి : డిప్యూటీ సీఎం

జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలి అని తెలిపారు. %కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ పాఠశాలలో ఆహారం మరియు పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొంది ంచడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జిహెచ్ఎంసి కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## మసీదు సర్వేపై యూపీలోని సంబల్‌లో హింస: ముగ్గురు మృతి, 30 మందికి పైగా పోలీసులకు గాయాలు

గన్నర్‌తో సహా కొంతమంది పోలీసులు కూడా గాయపడ్డారు" అని మొరాదాబాద్ డివిజనల్ కమిషనర్ ఆంజనేయ కుమార్ సింగ్ తెలిపారని వార్తా సంస్థ పిటిఐ పేర్కొంది. ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన ఈ సర్వే, ఒకప్పుడు మసీదు ప్రస్తుతం ఉన్న చోట ఆల యం ఉండేదని దావా వేసిన పిటిషన్‌తో ప్రారంభించిన ప్రక్రియలో భాగం. మంగళవారం కూడా ఇదే సర్వే జరగడంతో సంభాల్‌లో ఉద్రిక్తత నెలకొంది. 1529లో మొఘల్ చక్రవర్తి బాబర్ ఆలయాన్ని ధ్వంసం చేసినట్లు "బాబర్నామా", "ఐన్-ఎ-అక్బరీ" వంటి చారిత్రక గ్రంథాలు నమోదు చేశాయని పిటిషనర్లు వాదించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు మహిళలతో సహా 15 మందిని అరెస్టు చేసినట్లు మొరాదాబాద్ పోలీస్ కమిషనర్ అనంజయ్ కుమార్ సింగ్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ప్రసారం అవుతున్న వీడియోలు మసీదు సమీపంలో రాళ్లు విసిరినట్లు చూపుతున్నాయి , పరిసరాల్లో ఆపి ఉంచిన అనేక వాహనాలకు నిప్పు పెట్టినట్టు చూపుతున్నాయి.

## 29న విశాఖకు ప్రధాని రాక

వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు.

కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారని, వారు ఉండేందుకు బస ఏర్పాట్లను వెల్లడించారు. గవర్నర్ నోవొటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్ లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఈ నెల 29వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ప్రధాని పర్యటన షెడ్యూల్, ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం విశాఖపట్టణం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభ, రోడ్ షో పర్యటన సందర్భంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించి కార్యక్రమంలో 4.45 నుంచి 5.00 గంటల వరకు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాల అనంతరం 5.25 నుంచి 5.43 గంటలకు ప్రధాన మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. తదుపరి 5.45 గంటలకు సభా వేదిక నుంచి ఎయిర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు.

ఈ సమీక్ష లో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ వెళ్తున్నారా.. ఈ ప్రదేశాలను సందర్శించడం మరచిపోవద్దు..



12 సంవత్సరాలకు ఒకసారి జరిగే కుంభమేళాకు త్రివేణీ సంగమ క్షేత్రం ప్రయాగ్‌రాజ్ రెడీ అవుతోంది. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా సమయంలో గంగా నదిలో స్నానం ఆచరించేందుకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు ప్రయాగ్ రాజ్ కు చేరుకుంటారు. 2025 లో జరగనున్న మహాకుంభ మేళాలో పాల్గొనేందుకు మీరు కూడా ప్రయాగ్‌రాజ్‌కి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే, అక్కడ త్రివేణీ సంగమమే కాదు అనేక ఇతర ప్రదేశాలను సందర్శించవచ్చు.ప్రయాగ్‌రాజ్ హిందూ మతం ప్రజల విశ్వాసానికి కేంద్రంగా బాసిల్లుతుంది. ఎందుకంటే త్రివేణి సంగమం ప్రదేశం.. గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం. 2013 తర్వాత 12 ఏళ్ల తర్వాత మళ్లీ 13 జనవరి 2025న పుష్యమాసం పూర్ణిమ రోజున మహాకుంభం ప్రారంభమవుతుంది. ఇది భారతదేశంలోని అతిపెద్ద హిందు మత సమావేశంగా పరిగణించబడుతుంది. ఈ మహా కుంభమేళా సమయంలో భక్తులు దేశం నుంచి మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా వస్తారు.ఇక్కడ ఆధ్యాత్మికతతో భారతీయ సంస్కృతి అద్భుతమైన సంగమం చూడవచ్చు. ఈసారి కూడా మహాకుంభ మేళాకి కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. మీరు కూడా మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కి వెళుతున్నట్లయితే.. త్రివేణి సంగమంలో స్నానం చేయడంతోపాటు ఏయే ప్రదేశాలను సందర్శించవచ్చో తెలుసుకుందాం..

2025 మహాకుంభ మేళాకి ప్రయాగ్‌రాజ్‌కి వెళుతున్నట్లయితే ఈ ప్రదేశం ఆధ్యాత్మిక దృక్కోణంలో మాత్రమే కాదు అనేక సందర్శన ప్రదేశాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. వీటిని అన్వేషించడం మీకు గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. కనుక ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకి వెళ్తే.. మీరు ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చుంటే..బడే హనుమంజీ దేవాలయం గంగా-యమునా ఒడ్డున నిర్మించబడిన బడే హనుమంతుని ఆలయం ఉంది. దీని కీర్తి విశ్వా వాప్తం. ఇక్కడ హనుమంతుడు శయన భంగిమలో దర్శనం ఇస్తాడు, త్రివేణీ సంగమంలో స్నానం చేసిన తర్వాత తప్పక ఈ ప్రదేశాన్ని సందర్శించాలి. అంతేకాదు ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించాలనుకుంటే మంకమేశ్వర్ ఆలయం, నాగవాసుకి ఆలయం (దరగంజ్), హనుమత్ నికేతన్ ఆలయం (సివిల్ లైన్), సజవాన మహాదేవ ఆలయానికి వెళ్లవచ్చు.పగోడా పార్క్ కుంభ మేళాకి వెళ్తే త్రివేణీ సంగమం నుంచి కొంత దూరంలో ఆరైల్‌లో భక్తుల కోసం పర్యాటకుల కోసం ప్రత్యేకం సిద్ధం చేయబడిన శివాలయ పార్కును తప్పకుండా సందర్శించండి. ఈ పార్క్ భారతదేశం మ్యాప్ ఆకారంలో తయారు చేయబడింది.అలహాబాద్ కోట ప్రయాగ్‌రాజ్‌కి వెళ్లి ఏదైనా చారిత్రాత్మక ప్రదేశాన్ని చూడాలనుకుంటే ఇక్కడ అలహాబాద్ కోటను సందర్శించవచ్చు, ఇక్కడ అశోక స్తంభం, జోధాభాయ్ మహల్, సరస్వతి బావి మూడు పెద్ద గ్యాలరీలు చూడదగిన ప్రదేశాలు.

అలహాబాద్ మ్యూజియం ప్రయాగ్‌రాజ్‌కి వెళితే అలహాబాద్ మ్యూజియం సందర్శించడం గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. ఈ మ్యూజియం చంద్రశేఖర్ పార్క్‌లో ప్రకృతి మధ్య ఉంది. ఈ మ్యూజియం అనేక విధాలుగా ప్రత్యేకమైనది. మధ్య గంగా లోయ నుంచి లభించిన పురాతన వస్తువులే కాదు ఇక్కడ మీరు సాహిత్యవేత్తలు స్వ దస్తూరితో రాసిన డైరీలు, జంతువులు, పక్షుల అందమైన బొమ్మలను చూడవచ్చు.వినోద కార్యక్రమాల కోసం అలహాబాద్ వెళ్లిన తర్వాత కొంత సరదాగా గడపాలనుకుంటే ఫన్ గావ్ వాటర్ , చిల్డ్రన్ పార్క్‌ని సందర్శించండి. ఇక్కడ నీటి కార్యకలాపాలను ఆస్వాదించడంతో పాటు సాయంత్రం మ్యూజికల్ ఫౌంటెన్ షో , లేజర్ లైట్ షోలను చూడవచ్చు.జవహర్ ప్లానిటోరియం ప్రయాగ్‌రాజ్‌లో జవహర్ ప్లానిటోరియం (జవహర్ ప్లానిటోరియం అని కూడా పిలుస్తారు) సందర్శించవచ్చు. గ్రహాలు, రాశుల పట్ల ఆసక్తి ఉన్న వారికి ఈ ప్రదేశం ప్రత్యేకమైనది. ఇక్కడికి వెళితే మరచిపోలేని అద్భుతమైన అనుభూతిని పొందుతారు.

## 29న జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ -కేటీఆర్

గుర్తు చేశారు. నవంబర్ 29వ తేదీన 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి.. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేసిన మహానాయకుడు అని కొనియాడారు.

మహెూజ్వల ఉద్యమానికి మలుపు తిప్పిన రోజు2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహెూజ్వల ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమన్నారు.

%మూడు కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కంఠంతో మా తెలంగాణ మాకు కావాలని నినదించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నాయకుడికి అండగా నిలబడ్డారు. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజకీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా కలిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు.ఈ నెల 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వం.. ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసిందన్నారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కదం తొక్కుతామన్నారు. 29న దీక్షా దివస్‌తో పార్టీ శ్రేణులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంచార్జీలుగా నియమించామని, ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 9న మేడ్చల్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు. ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘనమైందని, నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడంతో అక్కడ కదన రంగంగా మారిపోయందని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిధ్రమైన పరిస్థితి ఏర్పడిందని, మళ్లీ ఇవాళ ఆ పరిస్థితితులు తిరిగి కనబడుతున్నాయని అన్నారు. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని అన్నారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో 163 సెక్షన్ అమలు




**హైదరాబాద్ :** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో పది రోజుల పాటు 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. టీజీపీఎస్సీ నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఆంక్షలు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు అమల్లో ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు నలుగురు, అంత కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని పోలీసులు సూచించారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 25 నవంబర్ 2024

# ఘనంగా పోచమ్మ బోనాలు






## -బోనాల జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 24 :**గొల్లపెల్లి మండలంలోని వెనుగుమాట్ల, గ్రామాల్లో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు.అనంతరం అమ్మవా రికి నైవేద్యాన్ని సమర్పించారు.శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు,యువకుల కేరింతల మధ్య బోనాలు,తొట్టెల ఊరేగింపు నిర్వహించారు.గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. వారి వెంట గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ చిర్ర గంగాధర్ పురంపెట్ వెంకటేశం శనివారం మల్లేష్ రేవెళ్ళ లింగన్న మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్ మాజీ ఉప సర్పంచ్ లు కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూటూరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు నేరెళ్ళ దేవేందర్ గౌడ్ ఎల్లలా లింగారెడ్డి రామ్ మోహన్ రెడ్డి బుసర్తి రాకేష్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము ఒకరిది సోకొకరిదిగా ఎమ్మెల్యే తీరు



## - కాంగ్రెస్ నాయకుల విమర్శ

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** సొమ్ము ఒకరిది...సోకు ఒకరిదనే విధంగా ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ వ్యవహారం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివా సరెడ్డి క్యాంపు కార్యాలయం, ప్రజాసేవా భవన్‌లో ఆదివా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై ఆయన ఫైర్ అయ్యారు. జైనథ్ మండలకేంద్రంలో మినీ స్టేడియంతోపాటు ఆకూర్ల నుండి 90 లక్షలతో చేపట్టబోయే రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టబో యే అభివృద్ధి కార్యక్రమాలలో కనీసం ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పేరు తీసుకోకపోవడం బాధాక రమన్నారు. వారికి గౌరవం ఇవ్వకుండా మొండిగా వెళితే తప్పకుండా అడ్డుపడ తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో భూమిపూజలు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ గ్రాంట్‌ల కింద మంజూరైన నిధులతో భూమిపూజలు చేయడం మానుకోవాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారం అందు కు అర్హత ఉన్నప్పటికీ తమ అధి నాయకుల పేర్లు తీసుకు ని శంకుస్థాపనలు చేయాలన్నారు.ఈ మీడియా సమావే శంలో జైనథ్ మార్కెట్ కమిటీ చెర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, జైనథ్ ఆలయ చైర్మన్ అడ్డి రూకేష్ రెడ్డి, బత్తులశ్రీనివాస్ మునిగేలా విట్టల్, చిత్రు పటేల్ తదిత రులు పాల్గొన్నారు

# హాలో మాల ఛలో హైదరాబాద్



## -సింహాగర్జన పోస్టర్ అవిస్కరణ

**గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 24 :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండలమాలమహానాడు కమిటీ సమావేశమై,హాలో మాల ఛలో హైదరాబాద్ మాలల సింహా గర్జన పోస్టర్ అవిస్కరించిన మాల జేఏసీ చైర్మన్ నకమల్ల లక్ష్మీనా రాయణ జేఏసీ కన్వీనర్ చిత్తారి ప్రభాకర్ మండల మాలమహానాడు నాయకులు.ఏర్పాటు చేసిన సమావేశం లోఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరశిస్తూ తల పెట్టిన మాలల సింహాగర్జన,రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు డిసెంబర్1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో తలపెట్టిన మాల సింహా గర్జన సమావేశానికి భారీగాతరలివచ్చి సభను విజయవం తం చేయాలని ఆదివారం జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాల జేఏసీ నల్లశ్యామ్ సూరమల్ల సతీష్ గొర్రె జాకాబ్ పొనగంటి రాజా రత్నం మ్యాదరి రమేష్ పబ్బ ప్రభాకర్ జేఏసీ మీడియా ప్రతినిధులు నర్రా రాజేందర్ కోడిపెల్లి సురేష్ వివిధ గ్రామల మాల మహానాడు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 24 :బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువైన క్షేత్రంలోని శ్రీ వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మూడ నాగభూషణం గుప్తా ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా జరిగా యి.ఈ విశేష పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజక వర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు,అంతకుముందు వీరికి చైర్మన్ .మూడ నాగభూషణం గుప్తా ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఘనంగా స్వాగతం పలికారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సత్యనారా యణ స్వామి పూజల అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు పూలమాల అందజేసి శాలువాతో మూడ నాగభూషణం గుప్తా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేపట్టిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించడం ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం అభినందనీయ మని చైర్మన్ ను ఎమ్మెల్యే అభినందించారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాను



## - కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 24 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ దుందిగల్ గ్రామం ఆనుకొని ఉన్న 60 గజాల వీర హను మాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతునం అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదాపు ర్వక%శీ%గా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం హన్మంతన్న పై అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలి కోరారు.రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులను కాలనీ ప్రాంతానికి వెళ్లి నివేదిక ఇవ్వాల్సిందని ఆదేశించారు. దాశబ్ద కాలం గా అపరిస్కృతంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం లభిస్తుండడం తో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు మరియు కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, టి. రమేష్, బట్టు విక్రమ్,సురేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# 39 లక్షల పీఆర్ ప్రొసీడింగ్ కాపీ అందజేత



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 24 :**మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నివాసంలో ఆదివారం లోకేశ్వ రం మండలంకు చెందిన రాయపూర్ కాండ్లి గ్రామపం చాయతీకి సుమారు 39 లక్షల రూపాయల పిఆర్ రోడ్ల ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగయ్య అందించడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ బుచ్చన్న గంగయ్య,విడిసి చైర్మన్ కిషన్,తోట నర్సయ్య, సుధాకర్ పౌల్ , మరియు గ్రామస్తులు ఉన్నారు.

# విద్యుత్ షార్ట్ కావడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం పంచాయతీ, చొక్కాల గ్రామంలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. కూలినాలి చేసుకొని జీవనం సాగిస్తున్న మచ్చా రవితేజ, సోదరుడు రాంబాబు వారి కుటుంబ సభ్యులం తా కూలి పనుల నిమిత్తం వెళ్లారు. ఆ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుగుపొరుగు వారు వెంటనే అప్రమత్తమై, ఇంట్లో ఉన్న వంట గ్యాస్ సిలిండర్, పేలుడు పదార్థాలను బయట పడేశారు. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం తో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గ్రామ యువకులు,ప్రజలు మంటలను అదుపులో తీసుకొచ్చారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆ పేద కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది. ప్రభుత్వపరంగా తమ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని అగ్ని బాధితులు, గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోలాస శ్రీ పౌలస్తీశ్వర స్వామి దేవాలయంలో సామూహిక కార్తిక వన భోజనాలు




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 24 :**జగిత్యాల హౌసింగ్ బోర్డు లోని శ్రీ గణేష్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం లోని పోలాస గ్రామంలోని పౌలస్తీశ్వర స్వామి ఆలయంలో కాలనీవాసులు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషే కాలు,మహిళల దీప దానాలు గోపూజ నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులు ఆలయంలో కార్తీక వన భోజనాలు గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి కిషన్, అర్చకులు గోవర్ధన శర్మ, గోపాల్ శర్మ, మహేష్ శర్మ, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమగల కాల భైరవుడు

- కోరుకున్న కోరికలు నెరవేరుతాయని గట్టి నమ్మకం.


- తెలంగాణలోనే రెండో కాలభైరవుడుగా వెలసిన ఆలయం



**గొల్లపల్లి (మన వెలుగు) నవంబర్ 24 :**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగదాముని‌పల్లి గ్రామపంచాయతీ కి అనుసంధానంగా ఉన్న కోసన్నపల్లి గ్రామ చివారిలో ఒకవైపు కొండలు మరోవైపు చెరువు మధ్యలో కాలభైరవుని ఆలయం.చూసేందుకు కన్నుల పండుగ ఉందంటున్న భక్తులు.పురాతనమైన కాలభైర వుని విగ్రహం ఈ మధ్య కాలం లో వెలక్కి రావడంతో తండోపా తండాలుగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.అంతే కాకుండా తాము కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని మహిమ గల కాలభైరవుడు అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల నుండి 25 కిలోమీటర్ల దూరం లో ఈ ఆలయం ఉంటుందని తెలియ జేశారు.ఈ కాలభైరవుడు చాలా మహిమగల దేవుడని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కాలభైరవుని ఆశీస్సులు పొందాలని ఆలయ పూజారి పేర్కొన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 25 నవంబర్ 2024

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు సాంబశివరరావు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసి నారు, ఈ సందర్బంగ సొసైటీ చైర్మన్ మండే వీరహనుమం తరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందా లని తెలియజేసారు, తప్పకుండా నిబందనల ప్రకారం ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నే ప్రభుత్వ మద్దతు ధర వర్తిసుందని రైతులకు తెలియజేసారు,అలాగే ప్రభుత్వ మద్దతు దర ఏ గ్రేడ్ కు 2,320, సి గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర 2,300 లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500 క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17 శాతం లో ఉండే లాగ రైతులు జాగ్రతలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, ఎంపిడిఓ, ఏవో నర్మద, డిటి నాగరాజు, వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యధర్శి షాభీర్ పాషా, సొసైటి డైరెక్టర్ బండి అమృతరావు, పోటు వెంకటేశ్వర రావు, మానిట రింగ్ ఆఫీసర్ జయశ్రీ, భవాని రైస్ మిల్లు యజమాని కొండూరు రాజేంద్రప్రసాద్(పండు), సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు భూక్యా దాస్రు, కుమారి రవిందర, హమాలీ మేస్త్రి, రైతులు పాల్గోన్నారు.

# నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమం



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** ప్రపంచ జీవపరిణామ దినోత్సవ సందర్బంగా జన విజ్ఞాన వేదిక ఈ జీవపరిణామ సిద్దాంత ప్రచారోద్యమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ పోస్టర్ విడుదలకు ముఖ్య అతిధిగా రిటైర్డ్ డీఈవో తాతవర్ లింగయ్య మాట్లాడుతూ.... ఛార్లెస్ డార్విన్ ప్రపంచ ప్రఖ్యాత పొందిన శాస్త్రవేత్త గా గుర్తింపు పొందడానికి కారణం తను రచించిన ప్రకృతి వరణం ద్వారా జీవజాతుల ఆవిర్భావం అని గొప్ప గ్రంథం ఆయనకు పేరును తీస్కువచ్చింది ఈ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం ఒక పెనుఉప్పెనకు కారణం అయింది ఇయన పరిశోధనల ద్వారా జీవుల పుట్టుక వాటి పరిణామ క్రమం ఏ విధంగా ఏర్పడింది అనేది ప్రపంచానికి చాటి చెప్పడం జరిగింది అని లింగయ్య తెలియజేసినారు. నవంబర్ 24 నుండి ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవం వరకు ఈ జీవ పరిణామక్రమ సిద్ధాంత ప్రచారాన్ని జన విజ్ఞాన వేదికగా ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా అధ్యక్షులు దండనాయక ఉమాకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శి ఉషన్న, జిల్లా నాయకులు నారాయణ రెడ్డి, గంగన్న, ప్రేమ్ కుమార్, శ్రీధర్ బాబు, లింగన్న, నాగరాజు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పేరిణి నృత్య శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం





**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 24 :** ఉచిత పేరిణి నృత్య శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో నటరాజ స్వామి పూజతో క్లాసులు ప్రారంభించడం జరిగింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కోసం ఫిబ్రవరి 2వ తారీఖున భరతముని జయంతి సందర్భంగా మెట్టుపల్లి లో ధ్వీశత నృత్యోత్సవం నిర్వహించబడుతుంది దీనిలో పాల్గొనే విద్యార్థులకు మన తెలంగాణ సాంప్రదాయ నృత్యం పేరిణి నృత్యం ఉచితంగా పేరిణి నృత్యం నేర్పబడును ఈ నృత్యోత్సవంలో పాల్గొనిన విద్యార్థులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ఇవ్వబడును ఉచిత క్లాసులు శని ఆదివారాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్టుపల్లి లో నిర్వహించబడును. వివరాలకై సంప్రదించే నెంబర్ 8341252285 ఈ నృత్య ఉత్సవంలో పాల్గొన దలచిన విద్యార్థులు నవంబర్ 30వ తేదీలోగా పేరు నమోదు చేసుకోగలరు మెట్పల్లి విద్యార్థులకు ఇది సదవకాశం కేవలం ఉచిత క్లాసులు మెట్పల్లి విద్యార్థులకు మాత్రమే ద్విశత నృత్యోత్సవ ప్రారంభ క్లాసులో నటరాజ స్వామి పూజలో మీనాక్షి నృత్య కళానిలయం నాట్య గురువు శ్రీవాణి గారితో పాటు మీనాక్షి నృత్య కళానిల యం అధ్యక్షులు గుర్రాల గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందే భవితా రాణి. కళానిలయం సభ్యులు నునుగొండ నరేందర్ జయలక్ష్మి, అందే మారుతి, సాయభ జైకిషన్, తోట జనార్ధన్ మరియు గురువులు తదితరులు పాల్గొన్నారు.

# చపాతీలను తింటే బరువు పెరుగుతారా..?
# చపాతీలను తినడం మానేస్తే ఏమవుతుంది..?



చపాతీలను తింటే బరువు పెరుగుతారా..? చపాతీలను తినడం మానేస్తే ఏమవుతుంది..? బయట మనం ఎన్ని ఆహార పదార్థాలను తిన్నా కానీ ఇంట్లో తయారు చేసి తినే ఆహారాల రుచే వేరుగా ఉంటుంది. ముఖ్యంగా పప్పుతో కలిపి అన్నం లేదా చపాతీలను తింటే వచ్చే రుచే వేరు. ఇలా చాలా మంది ఇంట్లో ఎంతో ఇష్టంగా తింటుంటారు.

బయట మనం ఎన్ని ఆహార పదార్థాలను తిన్నా కానీ ఇంట్లో తయారు చేసి తినే ఆహారాల రుచే వేరుగా ఉంటుంది. ముఖ్యంగా పప్పుతో కలిపి అన్నం లేదా చపాతీలను తింటే వచ్చే రుచే వేరు. ఇలా చాలా మంది ఇంట్లో ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే కేవలం మన దేశంలోనే కాదు చాలా మంది ప్రపంచవ్యాప్తంగా గోధుమ పిండిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దాంతో పలు రకాల ఆహారాలను తయారు చేసి తింటుంటారు. అయితే గోధుమ పిండి మన ఆరోగ్యానికి మేలు చేసే మాట వాస్తవమే అయినా కొందరు అదే పనిగా గోధుమ పిండి లేదా గోధుమ రవ్వను ఉపయోగిస్తుంటారు. కానీ ఇలా తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు గోధుమ పిండిని మరీ ఎక్కువగా తినకూడదు. తింటే షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదం ఉంటుంది. దీంతోపాటు పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని వైద్యులు చెబుతున్నారు. అయితే కొందరు గోధుమ పిండి లేదా రవ్వ ఆరోగ్యానికి హానికరం అని చెప్పి తినడం మానేస్తుంటారు. అయితే గోధుమలు నిజంగానే మనకు హాని చేస్తాయా, వీటిని తినకూడదా, ఇందుకు అసలు వైద్య నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారు.. తదితర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.గోధుమల్లో క్యాలరీలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో ఫైబర్, ప్రోటీన్లు, బి విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల గోధుమలను తింటే మనకు పోషణ లభిస్తుంది. అయితే వీటిని మరీ ఎక్కువగా తింటే బరువు అధికంగా పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక గోధుమలను చపాతీలు లేదా రవ్వ ఎలాగైనా సరే తక్కువ మోతాదులో తినాలని అంటున్నారు. అయితే బరువు పెరుగుతామేమోనని భయపడి కొందరు వీటిని తినడమే మానేస్తుంటారు. ఇలా కూడా చేయవద్దని వైద్యులు చెబుతున్నారు. చపాతీలు లేదా గోధుమ రవ్వను మోతాదులో తింటే ఆరోగ్యానికి ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

చపాతీలను లేదా గోధుమ రవ్వను మరీ అతిగా తినకూడదు. తింటే బరువు పెరిగిపోతారు. ఇక గోధుమల్లో ఆక్సలేట్స్ అధికంగా ఉంటాయి. కనుక కిడ్నీ సమస్యలు లేదా కిడ్నీ స్టోన్లు ఉన్నవారు చపాతీలను లేదా గోధుమ రవ్వను అతిగా తినకూడదు. వీరు అసలు గోధుమలను తినడం మానేస్తేనే మంచిది. లేదంటే కిడ్నీ స్టోన్ల సమస్య ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. దీంతోపాటు తీవ్ర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం కూడా ఉంటుంది. కనుక వీరు గోధుమలను అసలు తినకూడదు. ఇక గోధుమల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక ఇవి జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు ఉన్నవారు గోధుమలను తినకూడదు.

అయితే చపాతీలను రాత్రి తయారు చేసి ఉదయం తింటే మంచిదని కూడా కొందరు భావిస్తుంటారు. కానీ ఇది ఎంత మాత్రం మంచిది కాదని, నిల్వ ఉంచిన ఏ ఆహారం అయినా సరే అందులో బాక్టీరియా అధికంగా ఉంటుంది కనుక అలాంటి ఆహారాలను తింటే ఫుడ్ పాయిజనింగ్ బారిన పడే ప్రమాదం ఉంటుందని, కనుక నిల్వ ఉంచిన చపాతీలను కూడా తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అయితే చపాతీలను పూర్తిగా మానేయడం మంచిది కాదు, అలాగని చెప్పి మరీ అతిగా కూడా తినకూడదు. ఏ ఆహారం అయినా సరే మోతాదులో తింటేనే ప్రయోజనాలు కలుగుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మరీ అతిగా తినడం ప్రమాదాలను కలిగిస్తుందని తెలుసుకోవాలి. మోతాదులో తింటే

# నేటి నుండి యదావిధిగా ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 24 :** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి గత రెండు వారాలుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా రద్దు చేయడం జరిగిందని. నేటి నుండి ప్రజావాణి యదా విధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జిదారులు ఈ విష యాన్ని గమనించగలరని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు.

# ఇద్దరు ఉద్యోగులకు షోకస్ నోటీసులు జారీ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 24 :** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. శనివారం మామడ వసతి గృహంలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయడం వలన కేజీబీవీ అధికారికి మరియు మండల ఎంపీడీవోకు షోకస్ నోటీసులు జారి చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ గారు ఆదేశించారు.

# భోజన పథకం ఏజెన్సీలకు వంటల పోటీలు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక డైట్ వద్ద ప్రధాన మంత్రి పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోసం ఆదిలాబాద్ జిల్లాలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలకు ఆదివారం ప్రభుత్వ డైట్ కళాశాల యందు వంటల పోటీలు నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత మరియు న్యాయ నిర్ణేతలుగా కె నర్సయ్య మరియు కే రఘు రమణ వ్యవహరించారు దీనిలో ప్రథమ బహుమతి 1500 రూపాయలు ద్వితీయ బహుమతి వెయ్యి రూపాయలు తృతీయ బహుమతి 500 రూపాయలు పాఠశాలలకు కేటాయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఇన్చార్జి డిఇవో కార్యాలయ సిసి శ్రీరామ్ రాజేశ్వర్ , డైట్ వైస్ ప్రిన్సిపాల్ కోల కిరణ్ కుమార్ పాల్గొన్నారు

# నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకోవాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** బీజేపీ నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని అందుకు అనుగుణంగా పోలింగ్ బూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకై సంస్థాగతంగా పటిష్టపరిచే బాధ్యతను పార్టీ నాయకులు, తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, నాయకులు రాజశేఖర్, రాములు, నారాయణ, పరశు రాం, శ్రీను, లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్, నవీన్, ఉత్తం, జమీర్, శేఖర్ పాల్గొన్నారు

## ప్రముఖ కవి గంగారం కుర్మేని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 24 :** ఆదిలాబాద్ జిల్లా నేరడీగోండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, రచయిత అయిన డా గంగారాం కుర్మే గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారు ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు. పరామర్శించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, నాయకులు రాములు, నారాయణ, పరశురాం, ప్రవీణ్, భీంరావ్, అమృత్, భరత్, తదితరులు ఉన్నారు.

# కార్తీక పురాణం 24వ అధ్యాయము

## అంబరీషుని ద్వాదశి వ్రతము

అత్రి మహాముని మరల అగస్త్యునితో "ఓ కుంభసంభవా ! కార్తీకవ్రత ప్రభావము నెంతివిచారించిననూ , యెంత వినిననూ తనివి తీరదు. నాకు తెలిసినంతవరకు వివరింతును. అలకింపుము.

"గంగా , గోదావరీ మొదలగు నదులలో స్నానము చేసినందువలనను , సూర్యచంద్ర గ్రహణ సమయములందు స్నానాదులోనరించినను యెంత ఫలము కలుగునో శ్రీమన్నారయణుని నిజతత్వమును తెలిపెడి కార్తీకవ్రతమందు శుద్ధద్వాదశినాడు భక్తిశ్రద్ధలతో దానధర్మములు చేయువారికిని అంత ఫలమే కలుగును. ఆ ద్వాదశినాడు చేసిన సత్కార్యఫలము ఇతర దినములలో చేసిన ఫలము కంటె వేయి రెట్లు అధికము కాగలదు. ఆ ద్వాదశీ వ్రతముచేయు విధానమెట్లో చెప్పెదను వినుము.

కార్తీక శుద్ధదశమి రోజున , పగటి పూట మాత్రమే భుజించి ఆ మరునాడు అనగా ఏకాదశి రోజున వ్రతము చేయక శుష్కోపవాసముండి ద్వాదశి ఘడియలు వచ్చిన తరువాతనే భుజింపవలయును. దీనికొక ఇతిహాసము కాలదు. దానిని కూడా వివరించెదను. సావధానుడవై అలకింపుము" అని ఇట్లు చెప్పుచున్నాడు. పూర్వము అంబరీషుడను రాజు కలడు. అతడు పరమభాగవతోత్తముడు. ద్వాదశీ వ్రత ప్రియుడు. అంబరీషుడు ప్రతి ద్వాదశి నాడు తప్పకుండ వ్రతము చేయుచుండెడివాడు. ఒక ద్వాదశి నాడు , ద్వాదశి ఘడియలు స్వల్పముగా నుండెను. అందుచే ఆ రోజు పెందలకడనే వ్రతమును ముగించి బ్రాహ్మణ సమారాధన చేయదలచి సిద్ధముగా నుండెను.

అదే సమయమున కచ్చటకు కోపస్వభావుడగు దుర్వాసుడు వచ్చెను. అంబరీషుడు ఆ మునిని గౌరవించి , ద్వాదశి ఘడియలలో పారాయణ చేయువలయునుగాన , తొందరగా స్నానమున కేగిరమ్మనమని కోరెను. దుర్వాసుడందులకు అంగీకరించి సమీపమున గల నదికి స్నానమునకై వెడలెను. అంబరీషుడు ఎంత సేపు వేచియున్ననూ దుర్వాసుడు రాలేదు. ద్వాదశి ఘడియలు దాటిపోవుచున్నవి. అందుచేత అంబరీషుడు తనలో తానిట్లనుకొనెను. "ఇంటికొచ్చిన దుర్వాసుని భోజనమునకు రమ్మంటిని. ఆ ముని నదికి స్నానముకు వెళ్లి ఇంతవరకు రాలేదు. బ్రాహ్మణునకాతిధ్యమిత్తునని మాటయిచ్చి భోజనం పెట్టక పోవుట మహాపాపము. అది గృహస్తునకు ధర్మము గాదు. అయన వచ్చువరకు ఆగితినా ద్వాదశీ ఘడియలు దాటిపోవును. వ్రతభంగమగును. ఈ ముని మహా కోపస్వభావము గలవాడు. ఆయన రాకుండగా నేను భుజించిన నన్ను శపించును. నాకేమియు తోచకున్నది. బ్రాహ్మణ భోజనమతిక్రమించరాదు. ద్వాదశి ఘడియలు మించిపోకూడదు. ఘడియలు దాటిపోయిన పిదప భుజించినయెడల , హరిభక్తిని వదలిన వాడనగుదను.

ఏకాదశి నాడున్న ఉపవాసము నిష్ఫలమగును. ద్వాదశి విడిచి భుజించిన భగవంతునకు , భోజనము చేసిన దూర్వాసునకు కోపము వచ్చును. అదియునుగాక , ఈ నియమమును నేను అతిక్రమించిన యెడల వెనుకటి జన్మయందు జేసిన పుణ్యములు నశించును. దానికి ప్రాయశ్చితము లేదు." అని అలోచించి "బ్రాహ్మణ శాపమునకు భయము లేదు. ఆ భయమును శ్రీమహావిష్ణువే పోగట్టగలరు. కావున నేను ద్వాదశి ఘడియలలో భోజనము చేయుటయే ఉత్తమము. అయిననూ పెద్దలతో ఆలోచించుట మంచి" దని , సర్వజ్ఞులైన కొందరు పండితులను రావించి వారితో యిట్లు చెప్పెను.

"ఓ పండిత శ్రేష్టులారా ! నిన్నటి దినమున ఏకాదశి యగుటం జేసి నేను కటిక ఉపవాసము వుంటిని. ఈ దినమున స్వల్పముగా మత్రమే ద్వాదశి ఘడియలున్నవి. ద్వాదశి ఘడియలలోనే భుజించవలసియున్నది. ఇంతలో నా యింటికి దూర్వాస మహాముని విచ్చేసిరి. అ మహామునిని నేను భోజనమునకు ఆహ్వానించితిని. అందులకాయన అంగీకరించి నదికి స్నానర్ధమై వెళ్లి ఇంతవరకూ రాకుండెను. ఇప్పుడు ద్వాదశి ఘడియలు దాటిపోవుచున్నవి. బ్రాహ్మణుని వదిలి ద్వాదశి ఘడియలలో భుజింపవచ్చునా ? లేక , వ్రతభంగమును సమ్మతించి ముని వెచ్చేవరకు వేచియుండవలెనా ? ఈ రెండిటిలో ఏది ముఖ్యమైనదో తెలుపవలసిన" దని కోరెను. అంతట ఆ ధర్మజ్ఞులైన పండితులు , ధర్మ శాస్త్రములు పరిశోధించి విమర్శ ప్రతివిమర్శలు చేసికొని , దీర్ఘముగా అలోచించి "మహా రాజా ! సమస్త ప్రాణి కోటుల గర్భకుహరములందు జఠరాగ్ని రూపమున రహస్యముగానున్న అగ్నిదేవుడు ఆకలిని పుట్టించి ప్రాణులు భుజించిన చతుర్విధాన్నమును పచనముగావించి దేహేంద్రియాలకు శక్తినొసంగుచున్నాడు. ప్రాణవాయువు సహాయముతో జఠరాగ్ని ప్రజ్వరిల్లును. అది చెలరేగిన క్షుద్బాధ దప్పిక కలుగును. అ తపము చల్లార్చవలెనన్న అన్నము , నీరు పుచ్చుకొని శాంతపరచవలెను.



శరీరమునకు శక్తి కలుగచేయువాడు అగ్నిదేవుడు , దేవతలందరికంటే అధికుడై దేవపూజ్యుడైనాడు. ఆ అగ్నిదేవునందరు సదాపూజింపవలెను. గృహస్తు , ఇంటికి వచ్చిన అతిధి కడజాతివాడైనాను 'భోజన మిడుదు' నని చెప్పి వానికి పెట్టకుండా తినరాదు. అందులోనూ వేదవేదాంగ విద్యావిశారదుడును , మహతపశ్శాలియు , సదాచార సంపన్నుడును అయిన దుర్వాస మహామునిని భోజనమునకు పిలిచి వానికి పెట్టకుండా తాను భుజించుట వలన మహాపాపము కలుగును. అందువలన అయుక్షీణము కలుగును. దుర్వాసునంతటి వానిని అవమానమొనరించిన పాపము సంప్రాప్తమగను" అని విశదపరచిరి. ఇట్లు స్కాంద పురాణాంతర్గత వశిష్ట ప్రోక్త కార్తీక మహత్మ్యమందలి చతుర్వింశోధ్యాయము - ఇరవై నాలుగో రోజు పారాయణము సమాప్తము.

శ్రీ మాత్ర్వేనమః

## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..

# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి



మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది

**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.

**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో దయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

**యూపీలో ప్రతి దయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో దయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో దయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో దయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో దయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క దయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట.

వీళ్లంతా దయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో దయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి దయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో దయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 దయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు.

ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే దయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# బయోటిక్స్ అభయం



తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..** మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...** ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..** పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం కనిపిస్తుంది.

ఇది ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ మిశ్రమం. అయితే ఈ రెండు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తినడం కంటే, వీటి మిశ్రమాన్ని ఒకేసారి తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందా? అనేదానిపై పరిశోధనలు స్పష్టతను ఇవ్వలేదు. కాబట్టి, సింబయోటిక్ సప్లిమెంట్లు వాడే విషయంలో డాక్టర్ సలహా తప్పనిసరి.

# ఇది తెలుసా మీకు?

## 'దీపావళి

ప్రప్రధమముగా జరుపుకున్న స్థలము, ఆంధ్రదేశము లోనే వున్నది

విజయవాడ నుంచి, అవనిగడ్డ వెళ్ళే కృష్ణానది కరకట్ట మీదుగా వెళితే, నడకుదురు గ్రామము, ఆ గ్రామమునకు గల పురాతనమైన పేరు "నరకాసుర సంహార క్షేత్రము".

ఆ గ్రామము పేరు, కాలక్రమేణా మారుతూ, నరకొత్తూరు, తర్వాత 'నడకుదురు గా మారింది.

ఇక్కడ, మహా సుందరమైన పచ్చని అరటి తోటల మధ్యన,

"శ్రీ పృథ్వీశ్వరాలయముంది".

సత్యభామాదేవి.. సాక్షాత్తు భూదేవి. నరకాసురుని సంహరించిన తర్వాత, అమ్మవారు ఈశ్వర ప్రతిష్ట చేసిందని స్థల పురాణము.

'పృథ్వి' అంటే భూదేవి, సత్యభామ.

ఆ ఆలయము వద్దనే, శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహము కూడా వున్నది.

నరకాసురుని ఇచ్చట సంహరించిన తర్వాత, మొదట మొదటగా నరక చతుర్దశి, దీపావళి జరుపుకున్నారు.

నరకాసురుడు, స్వర్గలోకమునుంచి తెచ్చి 'పాటలీవృక్షమును' ఈ ఆలయము వద్ద నాటాడు. మన భారతదేశంలోనే గల ఏకైక వృక్షమిది. 5000 సంవత్సరములనాటిది. ఈ వృక్షమును ఇప్పటికీ మనము దర్శించుకోవచ్చు.

బిడ్డలు లేని వారు, ఈ చెట్టుకు 'వుయ్యాల' కడితే, తప్పక సంతానవతులవుతారు.

విజయవాడ నుంచి, అవనిగడ్డ వెళ్ళే కృష్ణానది కరకట్ట మీదుగా వెళితే, సుమారు 50 కి.మీ. దూరంలో ఈ 'నడకుదురు' గ్రామము చేరుకోవచ్చు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..

## అయితే అది సైలెంట్ కిల్లర్..

# హైబీపీ కావచ్చు..!



హైబీపీ అనేది ప్రస్తుతం సైలెంట్ కిల్లర్‌లా మారింది. ఇది ఉన్నట్లు కూడా చాలా మందికి తెలియడం లేదు. దీంతో లక్షణాలు తెలియడం లేదు. ఫలితంగా హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది హైబీపీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం మన దేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి హైబీపీ ఉందంటే సమస్య ఎంత తీవ్రంగా మారిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక హైబీపీ ఉన్నవారిలో 12 శాతం మంది మాత్రమే బీపీని కంట్రోల్‌లో ఉంచుకుంటున్నారట. మిగిలిన వారికి అసలు బీపీ కంట్రోల్‌లో ఉండడం లేదని చెబుతున్నారు. కాబట్టి బీపీ ఉన్నవారు కచ్చితంగా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలను కోల్పోతారు.

**రాత్రి పూట మూత్ర విసర్జన..** చాలా మంది రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తుంటారు. టైప్ 1 లేదా 2 డయాబెటిస్ ఉన్నవారు సహజంగానే రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తారు. కానీ ఈ వ్యాధులు లేకున్నా రాత్రి పూట మెళకువ వస్తుందంటే మీకు హైబీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోండి. సాధారణంగా ఇలాంటి వారిలో 40 శాతం మందికి హైబీపీ ఉంటుందట. కనుక మీకు కూడా ఈ లక్షణం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. ఇక హైబీపీ ఉన్నవారికి ఛాతిలో నొప్పిగా ఉంటుంది. ఛాతిపై బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. దీని వల్ల కిడ్నీలు, మెదడు, గుండెపై ప్రభావం పడుతుంది. అయితే కొందరు ఛాతిలో వచ్చే నొప్పిని గ్యాస్ నొప్పిగా భ్రమపడుతుంటారు. కానీ ఈ తరహా నొప్పి వస్తే బీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోవాలి. దీంతో ముందుగానే జాగ్రత్త తీసుకున్నవారు అవుతారు.

**చెమటలు..** హైబీపీ సమస్య ఉంటే చాలా మందికి తలతిరిగినట్లు అనిపిస్తుంది. ఒళ్లంతా చెమటలు పడుతుంటాయి. ఈ సమస్య గనక ఉంటే బీపీగా అనుమానించాల్సిందే. హైబీపీ ఉన్నవారిలో సుమారుగా 50 శాతం మందికి తలతిరిగే సమస్య ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక మీకు కూడా ఇలాంటి లక్షణం ఉంటే జాగ్రత్త పడండి. నిర్లక్ష్యం వహించకండి. అలాగే హైబీపీ ఉంటే రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో కంటి చూపు స్పష్టంగా ఉండదు. కళ్లు మసకబారినట్లు కనిపిస్తాయి. చూపు మందగిస్తుంది. మీకు ఇలాంటి లక్షణం ఉంటే బీపీ ఉందేమో చెక్ చేయించుకోండి.

**పొటాషియం ముఖ్యం..** ఇక హైబీపీ ఉన్నవారు చాలా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను తింటుండాలి. ముఖ్యంగా పొటాషియం అధికంగా ఉండే అరటి పండు వంటి ఆహారాలను తింటుంటే బీపీ కంట్రోల్ అవుతుంది. అలాగే వ్యాయామం చేయడం, యోగా, ధ్యానం చేయడం వంటివి కూడా పాటించాలి. ఈవిధంగా సూచనలు పాటిస్తే హైబీపీ కంట్రోల్ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# నంబరు ప్లేట్లు లేకపోతే కఠిన చర్యలు



నంబర్ ప్లేట్లు లేని వాహనదారులపై కఠిన చర్యలకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవీస్ మాట్లాడారు. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు రోడ్డు వెడల్పు, ప్యాచ్ వర్క్స్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తరలించాలని, రోడ్డు ఆక్రమణలను నివారించాలన్నారు. డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు అధిక బలగాలను మోహరింప చేయాలని, పెండింగ్ చలాన్ల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.